Cell: 9440352036 మా ప్రతి అక్షరం - ప్రజల కోసం

# చిత్తూరు ఎక్స్‌ప్రెస్

జాతీయ తెలుగు దినపత్రిక

APTEL:2024/86143




Associate Editor : K L Krishnam Raju | Volume : 6 | issue: 229 | Price : 3/- | Pages : 4 | Thirupati - Chittoor

అసోషియేట్ ఎడిటర్ : కే ఎల్ కృష్ణం రాజు | సంపుటి : 6 | సంచిక :229 | శనివారం 16 ఆగస్టు 2025 | వెల : 3 | పేజీలు : 4

## దేశానికి రక్షణగా.. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో

# 'మిషన్ సుదర్శన్ చక్ర'



- భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం
- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు
- త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు
- ఒకప్పుడు తిండిగింజల కోసం..
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు

మహాభారతంలో శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఎలాంటి ముప్పునుంచైనా దేశాన్ని రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను అనే ఆధునిక ఆయుధ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా 103 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో .. రాబోయే పదేళ్లలో అంటే 2035 నాటికి, దేశ భద్రత కోసం రక్షణా కవచాన్ని అందుబాటులోకి తేనున్నాం. అందుకే శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన చక్ర మార్గాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సుదర్శన్ చక్ర ఆయుధ వ్యవస్థ 2035 నాటికి అభివృద్ధి అవుతుంది. మిషన్ సుదర్శన్ చక్ర దేశ రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు ప్రార్ధనా స్థలాలు సహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కీలక ప్రదేశాలను సురక్షితంగా ఉంచేలా మిషన్ సుదర్శన చక్ర కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు.

2



## ఏపీ రాజ్‌భవన్‌లో ఆహ్లాదకరంగా

# ఎట్ హోం

### హాజరైన చంద్రబాబు, మంత్రులు

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, విజయవాడ**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులు, 'పద్మ' పురస్కార గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు

# ఉచిత ప్రయాణం



- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సీఎంతో సహా పవన్ కళ్యాణ్, లోకేష్ బస్సులో ప్రయాణం
- మహిళలతో మాటా మంతి

**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంతో సహా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పై.వి. ఎన్. - మిగతా3లో



## మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

- "కిశ్త్‌వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా
- కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు.
- ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి
- అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా

## సూపర్ సిక్స్..

# సూపర్ హిట్

- ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే ప్రభుత్వ ఆశయం
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు
- అభివృద్ధికి అడ్డులేదు... సుపరిపాలనకు పోటీ లేదు
- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, అమరావతి**

ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు, ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. స్వాతంత్ర్యం పొందిన 8 దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసింది. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఇలా ప్రతిసారీ కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగింది. 2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన - మిగతా3లో



## ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

- ధర్మస్థళ తవ్వకాలపై శివకుమార్ సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుంది
- "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే
- ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం

## ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థే రక్షిస్తుందని

# జగన్ నమ్ముతున్నారు

- చాలా రాజకీయ పార్టీల్లో జవాబుదారీతనం తగ్గుతోంది
- జగన్ విలువలు విశ్వసనీయత కలిగిన వ్యక్తి
- ప్రజల కోసం పరితపించే వ్యక్తి.
- ఈవీఎంలతో మోసం చేసి గెలుపు సాధించారు
- గత ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు ఎలా పెరిగాయో ఎవరూ సమాధానం చెప్పటం లేదు.



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను పార్టీస్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఎగురవేశారు. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకష్ణారెడ్డి మాట్లాడుతూ.. చాలా రాజకీయ పార్టీల్లో జవాబుదారీతనం తగ్గుతోంది. జగన్ విలువలు విశ్వసనీయత కలిగిన వ్యక్తి. ప్రజల కోసం పరితపించే వ్యక్తి. కానీ, ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా ప్రజలను మోసం చేయటం కొన్ని పార్టీలకు అలవాటుగా మారింది. ఈవీఎంలతో మోసం చేసి గెలుపు - మిగతా3లో




## 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

- లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది"
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన.
- ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది.

# ఘోర రోడ్డు ప్రమాదం

### 10 మంది యాత్రికులు దుర్మరణం



**చిత్తూరు ఎక్స్‌ప్రెస్, బరద్వాన్**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు.. రోడ్డు ప్రమాదానికి గురౌవడంతో 10 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటనలో 35 మందికి గాయాలు కాగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బరద్వాన్ జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. నేషనల్ హైవే 19పై రోడ్డు ప్రక్కన ఆపి ఉంచిన ట్రక్కును బస్సు డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. నాలా ఫెర్రీ ఘాట్ వద్ద వేగంగా వెళ్తున్న బస్సు ఒక్కసారి ట్రక్కును ఢీకొట్టడంతో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## ఊరువాడా ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలుడుకలు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 15:**
కుప్పంనియోజకవర్గం శాంతిపురం మండలంలో ఆగస్టు15స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ పాఠశాలలో కమిటీచైర్మన్, ఉపాధ్యాయులు జండా ఆవిష్కరించారు.గ్రామ సచివాలయాలలో మువ్వన్నెల జెండాను ప్రజా ప్రతినిధులు పంచాయతీ కార్యదర్శులు ఆవిష్కరించారు. రాళ్ళబుదుగూరు పోలీస్ స్టేషన్లో ఎస్సైఐ నరేష్ త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించినారు. మండల కేంద్రంలోని సచివాలయంలో ఎంపీడీవో కుమార్, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర సమరయోధులకు నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథ్ సింగల్ విండో చైర్మన్ గోపాల్ నందిగం ఉదయ్ చంద్ర,జని, దాముజెడ్పిటిసిసభ్యులు శ్రీనివాసులు, సచివాలయ ఉద్యోగులు ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దేవలంపేటకు ప్రైమరీ హెల్త్ సెంటర్ కోసం వినతి.



**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,**
వెదురుకుప్పం మండలం, దేవలంపేట గ్రామ ఆరోగ్య కేంద్రాన్ని ప్రైమరీ హెల్త్ సెంటర్ (పిహెచ్‌సి)గా అప్‌గ్రేడ్‌చేయాలని మన జి.డి.నెల్లూరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ డా.వి.ఎం.థామస్ ఆదేసాలతో ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్‌కి వినతి పత్రం అందజేసిన దేవలంపేట యువనాయకులు బాష్యం సతీష్ నాయుడు, తెలుగు దేశం సీనియర్ నాయకులు మరకలకుప్పం సుధాకర్. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా బ్లూమింగ్ బడ్స్ ప్రీ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 15:**
శ్రీకాళహస్తి పట్టణంలోని పూసల వీధి కోనేరు ఎదురుగా బ్లూమింగ్ బడ్స్ ప్రీ స్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో ప్రిన్సిపల్ డాక్టర్ గీతా, మనోహర్ అధ్యాపక బృందం, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమం భాగంగా జాతీయ పతాకావిష్కరణ, దేశభక్తి గీతాలు, నృత్యాలు, వేషధారణ పోటీలు, ప్రసంగాలు వంటి ఆకర్షణీయమైన కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లలలో దేశభక్తి భావనను పెంపొందించే ఉద్దేశంతో పలు సాంస్కృతిక ప్రదర్శనలు పాల్గొన్న, ప్రతి ఒక్కరికి బహుమతులు, మిఠాయిలు పంపిణీ చేసి, కార్యక్రమాన్ని విజయవంతంచేశారు,ఈ కార్యక్రమంలో వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం జరిగే అన్నదాత సుఖీభవను విజయవంతం చేయండి...

### మండల పార్టీ అధ్యక్షుడు ఏఎం రంగనాథ్.



**వీ.కోట, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 15:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు, పలమనేరు శాసనసభ్యులు, రాష్ట్ర మాజీ మంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో 2025 ఆగస్టు 17 ఆదివారం రోజు ఉదయం 9 గంటలకు అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని పలమనేరులోని చెరువు కట్టపై నుంచి ప్రారంభించి మార్కెట్ యార్డ్ వరకు భారీగా రైతులు, ట్రాక్టర్ల ర్యాలీ చేయబడునని, కావున ఈ కార్యక్రమానికి పలమనేరు నియోజకవర్గంలోని అన్ని మండలాల... అన్ని గ్రామాల... నుండి రైతులు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు, కూటమి ప్రభుత్వ శ్రేణులు హాజరయి అన్నదాత సుఖీభవ ట్రాక్టర్ ర్యాలీని భారీగా విజయవంతం చేయాలని వీకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎయం రంగనాథ్ మరియు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ పత్రిక ముఖంగా తెలియజేసినారు.

## కృష్ణమ్మ కొండలో ఘనంగా పౌర్ణమి పూజలు..



**వి.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు 15:**
వీకోట మండలం పాము గాని పల్లి గ్రామ పంచాయతీ గుమిరెడ్డిపల్లి గ్రామ సమీపం లో ఆహ్లాదకరమైన వాతావరణం, పచ్చని చెట్లు నడుమ, ఎతైన కొండపై ద్వాపరయుగంలో పాండవుల చేత నిర్మితమైన రుక్మిణి సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి ఆలయం ఎంతో ప్రసిద్ధిగాంచినది. ఈ ఆలయం భక్తి భావానికి నమ్మకానికి, కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయము నందు ప్రతియేట నిర్వహించే పౌర్ణమి పూజలో భాగంగా ఆఖరి శనివారం రోజు స్వామివారికి విశేషంగా అభిషేకాలు , విశేషా లంకరణ, పూజలు అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలతో ఎత్తైన కొండపైన మేల తాళా లు, డప్పుల వాయిద్యం, కోలాటాల నడుమ అంగరంగ వైభవంగా స్వామివారిని కొండపై ఊరే గింపు, ప్రదక్షణలు చేయిస్తారు. కావున వీకోట మండలంలోని ప్రతి గ్రామము నుండి భక్తాదులు శ్రీ కృష్ణమ్మ కొండపైకి విచ్చేసి స్వామివార్లను దర్శించి,పునీతులై తీర్థ ప్రసాదాల స్వీకరించాల్సిందిగా గుమిరెడ్డిపల్లి గ్రామస్తులు మరియు వీ.కోట దుర్గానగర్‌లో వెలిసియుండు శ్రీదుర్గామాత ఆలయ ధర్మకర్త ఎస్సార్ దామోదర్ రెడ్డి పత్రిక ముఖంగా ప్రజలకు తెలియజేసినారు.

## మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం

### "శ్రీ శక్తి" పథకానికి శ్రీకారం చుట్టిన నల్లారి.



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 15:**
అన్నమయ్యజిల్లా పీలేరు కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా అత్యంత ప్రాధాన్యం ఉన్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. పీలేరు పట్టణం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు "శ్రీ శక్తి" పథకానికి శ్రీకారం చుట్టి లాంఛనంగా పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఆర్టీసీ బస్సులో కూర్చుని కండక్టర్ దగ్గర జీరో టికెట్ తీసుకుని మహిళలతో ప్రయాణించారు.ఆయన మాట్లాడుతూ పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ అర్డినరీ, ఎక్స్ ప్రెస్, మెట్రో ఎక్స్ ప్రెస్‌తో సహా ఈ పథకం వర్తించనుందని, ఆర్టీసీకి చెందిన మొత్తం బస్సుల్లో 74% శాతం రాష్ట్ర వ్యాప్తంగా 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు, థర్డ్ జెండర్లు ఏదో ఒక గుర్తింపు కార్డు చూపించి జీరో టికెట్‌తో ఉచితబస్సు ప్రయాణం వెసులుబాటు ప్రభుత్వం కల్పించిందని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామ్మూర్తి సింగిల్ విండో అధ్యక్షులు రెడ్డప్ప రెడ్డి ఏఎంసీ డైరెక్టర్ కిషోర్ నాయుడు లక్ష్మీకర్ పోలిశెట్టి సురేంద్ర నల్లారి రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కమిటీ కార్యదర్శిగా కంఠ ఉదయ్ కుమార్



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
శ్రీకాళహస్తి వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కమిటీ కార్యదర్శిగా కంఠ ఉదయ్ కుమార్ నియమించడం జరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి కలిసి సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే కంఠా ఉదయ్ కుమార్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సిరాజ్ భాష, కొత్తపాటి శ్రీనివాస్ రెడ్డి, మున్నా రాయల్,సుందరరామిరెడ్డి,మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ పటాన్ ఫరీద్,యువజన విభాగం అధ్యక్షులు శ్రీవారి సురేష్, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి కంఠా ఉదయకుమార్ తదితరులు పాల్గొన్నారు.ం

## విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
విద్యుత్ షాక్కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన శుక్రవారం చౌడేపల్లి మండలంలో చోటుచే సుకుంది ఎస్ఐ నాగేశ్వరరావు కథ మేరకు... బోయకొండ పుంగనూరు ప్రధాన రహదారిలో కొలింపల్లి కర్ణంవారిపల్లి మీదుగా జెసిబిని లారీ ద్వారా తరలిస్తుండగా కరణం వారి పల్లి వద్ద విద్యుత్ తీగలు తగలాయి దీంతో జెసిబిలో ఉన్న సుబ్రహ్మణ్యం రెడ్డి 30 విద్యుత్ షాక్కు గురై కిందికి పడ్డాడు ఈ ప్రమాదంలో అతను అక్కడికక్కడే మృతి చెందాడు రామసముద్రం మండలం టీ గొల్లపల్లికి చెందిన సుబ్రహ్మణ్యం రెడ్డి, విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే నిండుప్రాణం పోయిందని గ్రామస్తులు అంటున్నారు. విద్యుత్ అధికా రులు బిల్లులు వసూలు చేసే దానిపైన పెట్టే శ్రద్ధ కరెంటు తీగల పైన కూడా పెడితే బాగుంటుందని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి,ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## సుమ శ్రీకి ఉత్తమ సేవ పురస్కారం



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు15 :**
రేణిగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ విభాగంలో సూపర్వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న సుమశ్రీకి జిల్లాస్థాయి ఉత్తమసేవ అవార్డును జిల్లా వైద్య అధికారి చేతులమీదుగా బహుకరించారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవ అందించినందుకు తిరుపతిలో శుక్రవారం జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుకలలో సుమశ్రీకి అవార్డును అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉత్తమ సేవా అవార్డు రావడం ఆనందంగా ఉందని అన్నారు. వైద్యాధికారి, ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.మరింత బాధ్యతగా విధులు నిర్వహిస్తానని అన్నారు.

## నాయుని చంద్రశేఖర్ మూర్తికి ఉత్తమ ప్రశంస అవార్డు

**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు15:**



మండల కేంద్రమైన చౌడేపల్లికు చెందిన విజయ వాణి సంస్థల అధినేత నాయిని చంద్రశేఖర్ మూర్తికి, ఉత్తమ ప్రశంస అవార్డుతో పాటు జ్ఞాపికను అందజేశారు. వాణిజ్య పారిశ్రామిక రంగాల్లో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రం చిత్తూరులో కలెక్టర్ సుమిత్ కుమార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపికను అందుకున్నారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న కృషిని పలువురు కొనియాడారు.

## విద్యార్థులకు ప్రోత్సాహకాలు బహూకరణ



**చౌడేపల్లి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు15:**
విద్యలో రాణిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్న విద్యార్థులకు మండలానికి చెందిన సుజేన్ ఆధ్వర్యంలో ప్రతిభగల విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందించారు. స్థానిక ఉన్నత పాఠశాలలో 500కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు నలుగురికి రూ 20వేలు అదేవిధంగా చారాల ఉన్నత పాఠశాలలో ముగ్గురికి రూ 10వేలు చొప్పున ఆయన మిత్రబృందం అందించింది. ఈ కార్యక్రమంలో సుజేన్ రాజు మిత్రబృందం ప్రభాకర్ పరమేష్ హేమంత్ పృధ్విరాజ్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా రెపరెపలాడిన జాతీయ జెండా

**చౌడేపల్లి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు15:**



చౌడేపల్లి మండలంలో జాతీయ జెండా రెపరెపలాడింది. అన్ని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు దుకాణాలు కార్యాలయాల వద్ద స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగరేసి తమ దేశభక్తిని చాటుకున్నారు. ఉదయాన్నే తహసిల్దార్ కార్యాలయంలో పార్వతి ఎంపీడీవో కార్యాలయంలో మండల ఉపాధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ఎంపీడీవో లీలా మాధవి పోలీస్ స్టేషన్ ఎదుట ఎస్సై నాగేశ్వరరావు, బోయకొండ గంగమ్మ ఆలయంలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం సుబ్రహ్మణ్యం తదితర కార్యాలయాలు ప్రైవేటు సంస్థల వద్ద జాతీయ జెండాను ఎగరేసి పిల్లలకు స్వాతంత్ర్య పోరాట సమరయోధులు సమాజంలో మునుగుల ఎలా సాధించాలి, అన్న అంశాలపై విద్యార్థులకు తెలియజేశారు. ముఖ్యంగా ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు నాగరాజు రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టారు.

## పలమనేరు ఆసుపత్రిని జిల్లా ఆసుపత్రిగా అభివృద్ధి

### ట్రామాకేర్,డయాలసిస్ కేంద్రాల ఏర్పాటుకు కృషి

### రోగుల సౌకర్యర్థం లిఫ్ట్ మరియు సోలార్ సిస్టమ్ ఏర్పాటు

### మెరుగైన సేవాలందించడమే ధ్యేయం ఎంపీ దగ్గుమల్ల ప్రసాదరావు



**పలమనేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు15:**
పలమనేరు ఏరియా ఆసుపత్రిని అన్ని రకాల సేవలు అందించే జిల్లా ఆసుపత్రిగా (అప్ గ్రేడేషన్ ) అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని పలమనేరు శాసన సభ్యులు అమరనాథరెడ్డి మరియు జిల్లా ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్ రావులు సంయుక్తంగా పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలను శుక్రవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన గార్డెన్, ఆక్సిజన్ ప్లాంట్, టేబుల్స్, చైర్స్ తదితరులను ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి లోని పలు వార్డులను పరిశీలించిన వారు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. మొదట ఆసుపత్రి అభివృద్ధికి సంబంధించి అజెండాలో పొందుపరచిన 11 అంశాలకు ఆమోదం తెలిపారు. ఆసుపత్రికి అవసమైన సోలార్ సిస్టమ్, వైద్య సిబ్బంది కొరత, యూనిఫామ్స్ కొనుగోలు, స్టేషనరీ కొనుగోలు, రికార్డులు భద్రపరచడానికి అవసమైన కంపాక్టర్ తదితరులు కావాల్సి ఉందని ఆసుపత్రి సూపరింటెండెంట్ మమతారాణి వారి దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఆసుపత్రిలో రోగులకు మెరుగైన సేవలు అందించాలని, రోగుల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. ఆసుపత్రికి వచ్చే కేసులు రెఫర్లు చేయకుండా స్థానికంగానే సేవాలందించేలా చూడాలన్నారు. ఓపి సేవలతో పాటు ఎమర్జెన్సీ కేసుల తాకిడి ఎక్కువగా ఉన్న ఈ ఆసుపత్రిలో డయాలసిస్ కేంద్రం, బ్లడ్ బ్యాంక్, ట్రామా కేర్ సేవలన్నీ అందేలా ఆసుపత్రిని అన్ని విధాలా అభివృద్ధి చేసుకుందామని అందుకు అవసమైన ఎస్టిమేషన్‌లు త్వరగా రూపొందించాలని సూచించారు. అనంతరం పలువురు సిబ్బందిని వారు అభినందించి అభినందన పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ ఎన్వీ రమణా రెడ్డి, బాలాజీ కోఆపరేటివ్ సూపర్ బజార్ అధ్యక్షులు అర్వీ బాలాజీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నాగరాజు, సుధాకర్, చంద్రకళ, వైద్యులు శారదా దేవి, సుబ్రహ్మణ్యం, యుగంధర్, మీనాక్షి లతో పాటు కూటమి నేతలు పాల్గొన్నారు.

## వైభవంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**పీలేరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
అన్నమయ్యజిల్లా పీలేరు వాసవి క్లబ్ గ్రేటర్, వాసవి కపుల్స్ క్లబ్ పీలేరు సంయుక్తంగా79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శ్రీసరస్వతి శిశు మందిర్, పీలేరులో జాతీయపతాక ఆవిష్కరణ, జండా వందనం నిర్వహించి,మన దేశ స్వాతంత్ర సమరయోధులను గురించి విద్యార్థులకు తెలపడం జరిగింది. అనంతరం. క్రీడా,పోటీలు నిర్వహించి అందులో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహు మతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ సభ్యులు పామిడి జయ చంద్ర, జెడ్ సి బొగ్గారపు వెంకట సురేష్,రాచపల్లి అనిల్ కుమార్ శంకర్నాథ గాదంశెట్టి కృష్ణమూర్తి అమరాసత్య, పామిడి మల్లికార్జున,సకల వెంకటనాథ గుప్తా, పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
జాతీయ తెలుగు దినపత్రిక
APTEL/2024/86143



# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

-మొదటిపేజీ తరువాయి

తీర్పునిచ్చారు. నిశబ్ద విప్లవాన్ని సృష్టించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుంచి పనిచేస్తున్నాం. సంక్షేమం–అభివృద్ధి–సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. నేను ఈ రోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా...కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు...అభివృద్ధికి అడ్డులేదు... సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డ్. ఇదే ఆల్ టైం రికార్డ్. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోంది. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని తీసుకువచ్చాం. రూ.10 వేల కోట్లతో పథకాన్ని అమలు చేశాం. అన్నదాత సుఖీభవ పథకం లో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం. ఈ నెలఖరుకు నియామకాలు పూర్తి చేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చాం. 204 అన్నా క్యాంటిన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.



మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించాం.

చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా...ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో కనెక్ట్ చేస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నాం.

భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించింది.

ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూలై కల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృధా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలని నిర్ణయించాం. సముద్రంలోకి వృధాగాపోయే నీటినే వినియోగిస్తాం. ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకు నష్టం వాటిల్లదు. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ నష్టాలను, కష్టాలను భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకు?

వరదను భరించాలి కానీ, వరద నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా కుదురుతుంది? గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించాం. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ అనేది మా విధానం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దాం. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పటివరకూ రూ.552 కోట్లు అందించాం. రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. 100 గజాల్లోపు స్థలాల్లో ఎటువంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని కల్పించాం. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం. 113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. దేవాలయాలు సంస్కృతికి చిహ్నాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు...6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నాం. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచాం. ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నాం. ఉచిత ఇసుక విధానం అమలు చేసి... భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం అని పేర్కొన్నారు.

## ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థే రక్షిస్తుందని జగన్ నమ్ముతున్నారు

-మొదటిపేజీ తరువాయి

సాధించారు. గత ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు ఎలా పెరిగాయో ఎవరూ సమాధానం చెప్పటం లేదు. జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో వ్యవస్థలను నిర్వీర్యం చేసారు. ఎన్నికల్లో జగన్ సంయమనంతో వ్యవహరించారు. ఎన్నికల వ్యవస్థ గుడ్డిగా వ్యవహరించింది. సీసీ ఫుటేజీ, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే ఇవ్వలేదు. ఎన్నికలు పారదర్శకంగా జరిగితే ఎందుకు భయపడతారు.?. వీటన్నిటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. వ్యవస్థలు యాంత్రికంగా పనిచేస్తే ప్రజాస్వామ్యం ఏం అవుతుంది?. తటస్థంగా ఉండేవారు ఎవరైనా ఆ 15 గ్రామాలకు వెళ్లి విచారణ జరపాలి. ఓట్లు వేస్తే వాళ్ల చేతి వేళ్లకు చుక్కలు ఉన్నాయో లేదో చూడాలి. దాన్ని బట్టే పోలింగ్ ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం నిలపడాలని కోరుకునే వారు ఎవరైనా రావొచ్చు. పులివెందుల చరిత్రలో వైసీపీ ఓడిపోలేదు. ఎన్నికలు శాంతి యుతంగా జరగాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు. మేము కూడా వారితో గొడవపడి ఉంటే ఎన్నికలు ఫలితం ఎలా ఉండేదో?. కానీ ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని భావించాం. పోలింగ్ బూతుల్లో వైసీపీ ఏజెంట్లు లేకుండా పోలింగ్ నిర్వహించారు. పదిహేను పోలింగ్ బూతులకు రెండు వేల మంది పోలీసులను పెట్టారు. జడ్పీటీసీ ఎన్నికల అక్రమాలపై మా పోరాటం కొనసాగుతుంది. న్యాయ వ్యవస్థ రక్షిస్తుందని జగన్ నమ్ముతున్నారు. ఎవరు వచ్చినా మేము అక్కడ జరిగిన విషయాలను చూపిస్తాం. మన ప్రజా స్వామ్యాన్ని మనం రక్షించుకుందాం అని అన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

మాధవ్ ఉండవల్లిలోని సీఎం ఇంటి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మహిళా ప్రయాణికుల నుంచి వారి రోజు వారి ప్రయాణ అవసరాలు, వారి కుటుంబ జీవనోపాధికి సంబధించిన అంశాలు తెలుసుకున్నారు. ఉండవల్లి సెంటర్ నుంచి తాడేపల్లిలోని భారత మాత విగ్రహం, వారధి మీదుగా విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ వరకూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, మాధవ్ ప్రయాణం. ప్రయాణిస్తున్నంత సేపూ మహిళతో మాట్లాడుతూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటున్న సీఎం. వారివారి బస్టాప్‌లలో సీఎం చంద్రబాబు ప్రయాణిస్తున్న బస్సు ఎక్కిదిగుతున్న మహిళా ప్రయాణికులతో మాట్లాడారు.

## చిత్తూరు జిల్లా ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్స్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఘనంగా నిర్వహించిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు,**

**చిత్తూరు,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు 15:**





79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా ట్రైనింగ్ సెంటర్ పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా ఎస్పీ గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం చిత్తూరు జిల్లాకలెక్టర్ ముఖ్య అతిధిగా విచ్చేసినటువంటి వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగురవేశారు. వైద్యఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఎస్పీ,కలెక్టర్‌తో కలిసి పెరేడ్ను వీక్షించి తదుపరి ఉపన్యాసమిచ్చారు. అనంతరం ప్రత్యేక స్టాల్స్‌ను సందర్శించారు. మంత్రి చేతుల మీదుగా తమ విధులలో ఉత్తమ సేవ కనబరిచిన వారికి ఉత్తమ సేవా పథకం మరియు ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఎమ్మెల్యే. గురజాల జగన్మోహన్, గంగాధరనెల్లూరు ఎమ్మెల్యే థామస్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, డీఎఫ్ఓ భరణి, జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా) కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు15:**

స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు కుప్పంఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా) కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కాడా పొలిటి కల్ చైర్మన్ డా శ్రీకాంత్ (ఎమ్మెల్సీ), కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ (ఐఏఎస్), ఆర్డీవో శ్రీనివాస రాజు, కాడా అడ్వైజరీ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. ఎన్‌సీసి బెటాలియన్ ఘనంగా గౌరవ వందనం ఇవ్వగా, విద్యార్థులు భరతనాట్యం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వికాస్ మర్మత్ మాట్లాడుతూ..."మన పండుగులలాగే స్వాతంత్ర్య దినోత్సవం కూడా ఒక పండుగల దేశభక్తిని, స్వేచ్ఛా విలువలను అందరం కలసి జరుపుకోవాలి" అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా.శ్రీకాంత్ మాట్లాడుతూ.."మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు ఇది. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేయాలి" అన్నారు.

## జడ్పీ హై ఉర్దూపాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 15:**




కుప్పం పట్టణంలోని జడ్పీహై ఉర్దూ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కుప్పం నియోజకవర్గ మైనార్టీ విభాగ అధ్యక్షులు జాకీర్ అహ్మద్ విచ్చేశారు. పాఠశాల చైర్మన్ అల్లా బగష్, వైస్ చైర్మన్ రియాజ్ అస్మత్, కో ఆప్షన్ మెంబర్లు ఖాసీం, జాలు, సమీర్, మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు అన్సర్ భాష, ఫైరోజ్ హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థి దశలోనే భవిష్యత్ లక్ష్యాలను నిర్దేశించుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఎంతోమంది త్యాగమూర్తుల ఫలితంతో మన దేశానికి స్వతంత్రం వచ్చిందని ప్రపంచంలోనే ఏ దేశంలోను లేని ప్రజాస్వామ్య వ్యవస్థ కేవలం మన భారతదేశంలోని ఉందని అటువంటి ప్రజాస్వామ్య దేశాన్ని కాపాడుకునే బాధ్యత విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. స్వాతంత్ర ఉద్యమంలో ఉర్దూ భాష ప్రాముఖ్యతకు సంబంధించి వ్యాసరచన పోటీలలో గెలపొందిన అర్బియా, సఫీనా, రియాజ్ లకు బహుమతులు, సర్టిఫికెట్‌లు జాకీర్, అల్లా బగష్‌ల ద్వారా అందించడం జరిగింది. పూర్వ విద్యార్థులు సద్దాం, ఇమ్రాన్‌లు పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల సామగ్రిని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మోహన్ సింగ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు 15 :**

రేణిగుంట రెయిన్బో గ్రూప్ ఆఫ్ స్కూల్స్ లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు అందరూ కలిసి జాతీయ గీతం పాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల కరెస్పాండంట్ పి అత్తా ఉల్లా ఖాన్,ప్రిన్సిపాల్ షాహెరాబాను జాతీయ పతాకం ఎగురవేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగంతోనే స్వాతంత్ర్య సాధ్యం అయిందన్నారు. మన దేశం ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ముందంజలో ఉంది అని తెలిపారు. ప్రతి విద్యార్థి దేశం పట్ల భక్తి భావన కలిగి ఉండాలని షాహెరా బాను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేణిగుంట విమానాశ్రయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**రేణిగుంట, చిత్తూరు ఎక్స్‌ప్రెస్, ఆగష్టు 15 :**

రేణిగుంట విమానాశ్రయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. విమానాశ్రయ అధికారులు మరియు సిబ్బంది జాతీయ జెండాను ఎగరవేశారు. రేణిగుంట విమానాశ్రయంలో విమానాశ్రయ డైరెక్టర్ భూమి నాదన్ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం సమర్పించారు. సీఐఎస్ఎఫ్ భద్రతా బలగాలు విన్యాసాలు ప్రదర్శించాయి. రేణిగుంటలో తాసిల్దార్ ఆఫీస్,పోలీస్ స్టేషన్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. రేణిగుంట పట్టణ డిఎస్పి ఆఫీస్ మరియు తాసిల్దార్ కార్యాలయం వద్ద ఉన్నతాధికారులు జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. మన స్వేచ్ఛ హక్కుల కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని వారి త్యాగాలను తలచుకున్నప్పు డల్లా హృదయాలు గర్వంతో కృతజ్ఞతలు నిండిపోవాలని తెలియజేశారు. మన దేశం సాంకేతంగా సాంస్కృతికంగా ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎయిర్ పోర్ట్ టర్మినల్ మేనేజర్లు, సిఐఎస్ఎఫ్, ఎయిర్ లైన్స్ సిబ్బంది ప్రీపెయిడ్ టాక్సీ వర్కర్స్, యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## వాడవాడలా 79వ తిరంగా పండగ



**వీ.కోట,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగష్టు 15:**

వీకోట మండలంలోని ప్రతి గ్రామములో, ప్రతి పాఠశాలలో,ప్రతి ప్రభుత్వ కార్యాల యాలలో ఎంతో అంగరంగ వైభవంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అతి వైభవంగా నిర్వహించినారు. కార్యక్రమంలో భాగంగా వీకోట దుర్గా నగర్‌లోని రాజశ్రీ దివ్యజ్ఞాన్ పాఠశాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా దాత దర్శనికుడు పేదల పాలిటి పెన్నిధి ఆపద్బాంధవుడు అయిన డాక్టర్ జి దశరథ రెడ్డి విచ్చేసి స్వాతంత్ర దినోత్సవం గురించిపిల్లలకు ఉపదేశించారు. అనంతరం వివిధ సాంస్కృతిక,విద్యా విషయాలలో ప్రతిభకనబరిచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ అందజేసినారు. అనంతరం దశరథ రెడ్డి మాట్లాడుతూ విద్య, వివిధ రంగాలలో నైపుణ్యం కనపరిచే విద్యార్థులకు నా వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని విద్యార్థులకు తెలియజేసినారు.

## కుప్పం రెస్కో, ఏఎంసి చైర్మన్లుగా ఎంపికైన ప్రతాప్, రాజులకు శాంతిపురం టిడిపి నేతల సన్మానం



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగష్టు15:**

కుప్పం నియోజకవర్గం రెస్కో చైర్మన్ ప్రతాప్ ఏఎంసీ చైర్మన్‌గా రాజు నునియమిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తర్వులు జారీచేసిన సంగతి విధితమే శుక్రవారం శాంతిపురం తెలుగుదేశం నేతలు క్లస్టర్ వన్ ఇంచార్జ్ రాజేంద్ర నందిగమ్ ఉదయ్ కుమార్ చంద్ర ఆర్ఎస్ మనీ ఆర్ఎస్ శివ మరియు ఇతర ముఖ్య నేతలు వీరిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా చైర్మన్లుగా ఎంపికైన ప్రతాప్, రాజు మాట్లాడుతూ ముఖ్యమంత్రి తమపై ఎంతో నమ్మకంగా పదవులను అప్పజెప్పినందున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిచేస్తూకు ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేస్తామని హామీ ఇచ్చారు.

చిత్తూరు ఎక్స్‌ప్రెస్
APTEL/2024/86143 జాతీయ తెలుగు దినపత్రిక



# శ్రీకాళహస్తిలో మహిళలకు ఉచితబస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి





**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
శ్రీకాళహస్తి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని నేడు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయ వాడలో ప్రారంభించగా శ్రీకాళహస్తి నందు శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఆర్టీసీ ప్రాంగణం నందు తొలి బస్సును నడిపిన ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి, మొదటి స్త్రీ శక్తి బస్ టికెట్ను మాతృమూర్తి అయినటు వంటి బొజ్జల బృందమ్మ ఇచ్చిన ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో గత ఎన్నికల లో ఇచ్చిన హామీ మేరకు మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్‌హిట్ కావడంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రజలుచాలా సంతోషంగా ఉండారని తెలిపారు. అదే విధంగా శ్రీకాళహస్తిలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి ఏ విధంగా అయితే పాలన సాగించారో అదేవిధంగా పాలన సాగిస్తూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని, రౌడీయిజాన్ని ఉక్కు పాదంతో అణిచి వేసామని ప్రజలకు సంక్షేమం, మౌలిక వసతులు కల్పించడం కోసం కృషి చేస్తు న్నామని తెలిపారు. తొలి ప్రయాణం వెంకన్న వద్దకు- శ్రీకాళ హస్తి నుంచి తొండమనాడు గ్రామానికి ఆర్టీసీ బస్సులో మహిళలందరితో పాటు బొజ్జల బృందమ్మ శ్రీకాళహస్తి నుంచి శ్రీకాళహస్తి మండలం తొండమునాడు వరకు బస్సులో ప్రయాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, మహిళా నాయకురాలు పట్టణ అధ్యక్షురాలు సుమతి, రాష్ట్ర బీసీ సంఘం ఆర్గనైజర్ సెక్రెటరీ నాయకురాలు బి. రేణు కాదేవి, టిడిపి నాయకురాలు మల్లీశ్వరి, పద్మజ, పెద్ద ఎత్తున మహిళలు, నాయకులు, కార్యకర్తలు రవాణా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## ఉత్తమ ఉద్యోగిగా ఎన్నికైన హెచ్. నంజుండరావు



**శాంతిపురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్టు15:**
కుప్పం నియోజకవర్గం 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం చిత్తూరు నందు జరిగిన కార్యక్రమంలో శాంతిపురం మండల ప్రజాపరిషత్ జూనియర్ అసిస్టెంట్ హెచ్.నంజుండరా వుకి ఉత్తమ ఉద్యోగి అవార్డు జిల్లా ఇన్చార్జి సత్యకుమార్ మరియు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ద్వారా ప్రశంసా పత్రాన్ని అందు కోవడం జరిగింది ఇందుకుగాను ఎంపీడీవో కుమార్ మరియు సచివాలయ సిబ్బంది ఆయనను మనస్ఫూర్తిగా అభినందించారు.

## ఘనంగా ఆర్డీవో కార్యాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
శ్రీకాళహస్తి ఆర్డీవో కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు జాతీయ గీతాలు, భక్తి గీతాలు ఆలపిం చారు. అనంతరం ఎమ్మెల్యే పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. ఆర్డీవో కార్యాలయంలో మొక్కలు నాటారు. రెవెన్యూ శాఖలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంస పత్రాలు ను ఎమ్మె ల్యే అందించారు. శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం రాష్ట్రం అత్యున్నత పురోగతి సాధిస్తుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వర్ణ శ్రీకాళహస్తి లక్ష్యాలకు అనుగు ణంగా అభివృద్ధి పథంలో సాగుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చా క పాఠశాలలో హాస్టల్లో మార్పులు తెచ్చామని, గ్రామాల్లో స్వచ్ఛమైన పా, తాగునీరు అందిస్తున్న ట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ స్వర్ణ శ్రీకాళహస్తి లక్ష్యంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. శ్రీకాళహస్తి ఆధ్యాత్మిక పర్యాటక ఎలక్ట్రాని క్ నాలెడ్జ్ హబ్‌గా బహుముఖ అభివృద్ధి చెందుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు జనార్ధన్ రాజు, టిడిపి నాయకులు చెంచయ్య నాయుడు, ముని రాజా నాయుడు, చలపతి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఎగువ ముద్ది కుప్పం ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 15:**
ఎగువ ముద్ది కుప్పం ప్రాథమిక పాఠశాలలో ఘనంగా 79 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్పిక్ అండ్ గ్రీన్ స్టార్ ఫెర్టిలైజర్ లిమిటెడ్ రాయలసీమ కోఆర్డినేటర్ గంగాధరం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగు బోధన సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో చదువుకొని వనస్థితికి ఎదగాలని అలాగే విద్యార్థి జీవితంలోనే సేవాభావంతో మెలగాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గిరిబాబు సీనయ్య ఎంపిటిసి సిద్దయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.ద

## ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రి పంపిణీ



**రేణిగుంట, చిత్తూరు ఎక్సప్రెస్, ఆగష్టు 15 :**
రేణిగుంట మండలంలోని వెద్దుళ్ల చెరువు ఎస్టీ కాలనీలోని పాఠశాలలో శుక్రవారం ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు, పాఠశాల కోఆప్షన్ సభ్యులు జూలియన్ రాజు ఆధ్వర్యంలో 79 వ స్వతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యా కమిటీ చైర్మన్ అపర్ణ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం విద్యార్థులకు విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జూలియన్ రాజు మాట్లాడుతూ ఎందరో మహనీ యులు ప్రాణాలు అర్పించి స్వతంత్రం తీసుకుని రావడం వల్లనే మనం స్వేచ్ఛగా బతుకుతు న్నామని అన్నారు. అలాంటి మహనీయుల్ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు రాణించాలని కోరారు. గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఆషా సంస్థ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం విద్యా సామాగ్రిని పంపిణీ చేస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు న్యాయవాది ఉదయ్ కుమార్ రెడ్డి, మేకల రమేష్, వెంకటాద్రి యాదవ్, బ్రహ్మచారి, ప్రధాన ఉపాధ్యాయుడు మేఘ నాథ్, ఉపాధ్యాయులు రాజశేఖర్ నాయుడు, చంద్ర వర్ధిని, అంగన్వాడి కార్యకర్త గంగాదేవి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పైనేనిమురళి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**ఎస్ఆర్ పురం, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**



79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు వేడుకల్లో టిడిపి యువ నాయకుడు పైనేని మురళి పాల్గొ న్నారు.. ఎస్ఆర్ పురం మండల కార్యాలయం వద్ద 79 స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో పైనేని మురళి పాల్గొని అనంతరం ఆరిమాని గంగమ్మ గుడివద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసి స్వయంగా భక్తులకు భోజనం వడ్డించారు ఈ కార్యక్రమంలో పైనేని మురళి టీం పాల్గొన్నారు.

## రేణిగుంటలో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**రేణిగుంట, చిత్తూరు ఎక్సప్రెస్, ఆగష్టు 15 :**
రేణిగుంటలో తాసిల్దార్ ఆఫీస్, పోలీస్ స్టేషన్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా స్వాతం త్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. రేణిగుంట పట్టణ డిఎస్పి కార్యాలయంలో డిఎస్పీ శ్రీనివాస రావు మరియు తాసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డిలు విద్యార్థుల నడుమ జాతీయ జెండాను ఎగరవేసి గౌరవ వందనం చేశారు. అనంతరం పిల్లలకు చాకోలెట్లు పంచి పెట్టారు. స్వాతంత్రం కోసం ధైర్యంగా పోరాడిన స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిం చు కోవాలని వారి త్యాగాలను తలచుకున్నప్పుడల్లా హృదయాలు గర్వంతో కృతజ్ఞతలు నిండిపో వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట అర్బన్ పోలీస్ స్టేషన్ సీఐ జయచంద్ర, ఎస్ఐ సుధాకర్, ఏఎస్ఐలు పార్వతి, కానిస్టేబుల్‌లు, రెయిన్బోస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వెదురుకుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 15:**
చిత్తూరుజిల్లా వెదురుకుప్పం మండలం పెరుమాళ్ళపల్లి పంచాయతీ లో గ్రామ సచివాలయం వద్ద 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక సర్పంచ్ బండి శశి ఆనంద్ రెడ్డి, ఆధ్వర్యంలో జెండా ఎగరవేయడం జరిగినది. ముఖ్య అతిథులుగా స్థానిక ఎంపీటీసీ తోకల మురళి రెడ్డి సచివా లయ సెక్రెటరీ సిబ్బంది, పాల్గొన్నారు. స్థానిక ప్రజాప్రతి నిధులు గ్రామ కమిటీ అధ్యక్షుడు బోడి రెడ్డి రామకృష్ణారెడ్డి యువకులు గాలం చంద్రశేఖర్ బండి సుధాకర్ రెడ్డి ,బండి భూపతిరెడ్డి కే తిరుమల్ రెడ్డి కే శ్రీనివాసులు టి శివ అంగన్వాడి టీచర్, గ్రామ ప్రజలు స్కూల్ హెడ్మాస్టర్ టీచర్ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**శ్రీకాళహస్తి,చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్15:**
శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ కార్యాలయం నందు 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు యం. వేణుగోపాల్, కార్యదర్శి కందేరి కార్తీక్ నాయుడు మరియు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయుల సమక్షంలో త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ స్వాతంత్ర్యం కోసం అసువులు బాసిన ఎందరో మహనీయుల త్యాగ ఫలితాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మీడియా కోఆర్డినేటర్ నాగమల్లి దుర్గా ప్రసాద్, వినయ్, వజ్రం కిషోర్, గౌరవ సలహాదారులు బి. చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు షేక్ రఫీ, జయ శ్యామ్, నత్తం హరిబాబు కార్యనిర్వాహక కార్యదర్శి దన శేఖర్, సీనియర్ పాత్రికేయులు ఈశ్వరయ్య, వెంకటేష్, రమేష్, విజయ్ భాస్కర్, కామేష్,యాసిన్, మోహన్ రాజ్, బాలు, బాలాజీ, వినయ్ కుమార్, మేయిదీన్, బాబ్జాన్, చక్రపాణి, చాన్ బేగం, జూమ్ లేసా, తదితర పాత్రికేయ మిత్రులు, భారత్ స్కౌట్స్ విద్యార్థిని, విద్యార్థులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పిస్తూ కుప్పం చిత్ర కళాకారుడు



**కుప్పం, చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్ట్ 15:**
వీర జవాన్ మురళీ నాయక్ కు నివాళులర్పిస్తూ, కుప్పం చిత్రకళాకారుడు పురుషోత్తం (పూరి ఆర్ట్స్) కలర్ చాక్ పీస్‌లతో జవాన్ మురళి నాయిక్ చిత్రం వేసి, 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మురళీనాయక్‌ని గుర్తుచేసుకొంటూ జరుపుకుం దాం అని తనచిత్రంతో తెలియజేసారు. ఇప్పుడు ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## చిత్తూరులో స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన మంత్రి సత్య కుమార్ యాదవ్



**చిత్తూరు, చిత్తూరు ఎక్స్ ప్రెస్, ఆగస్ట్ 15:**
జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలోని ఆర్టీసీ బస్టాండ్ లో శుక్రవారం సాయంత్రం స్త్రీ శక్తి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం బస్సులో మంత్రి, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ళ ప్రసాదరావు, జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మో హన్‌లు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయాన్ని ప్రారంభిం చడం జరిగిందన్నారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని సుమారు 2.6 కోట్లమంది మహిళలు ఆడపిల్లలు ట్రాన్స్ జెండర్లకు ఐదు రకాల ఆర్టీసీ బస్ సర్వీసులో ఉచితంగా ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్ పర్సన్ కటారి హేమలత, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పలువురు ఆర్టీసీ అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కుప్పం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ (కాడా) కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**కుప్పం,చిత్తూరు ఎక్స్ ప్రెస్,ఆగస్టు15:**
స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు శుక్రవారం రోజు కుప్పంఏరియా డెవలప్మెంట్ అథా రిటీ (కాడా) కార్యాలయంలో ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి కాడా పొలిటి కల్ చైర్మన్ డా శ్రీకాంత్ (ఎమ్మెల్సీ ), కాడా ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ (ఐఏఎస్), ఆర్డీవో శ్రీనివాసరాజు , కాడా అడ్వైజరీ కమిటీ సభ్యులు, స్థానిక పార్టీ నాయకులు హాజరయ్యారు. కార్యక్రమం జాతీయ జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది. ఎన్‌సీసి బెటాలియన్ ఘనంగా గౌరవ వందనం ఇవ్వగా, విద్యా ర్థులు భరతనాట్యం ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా వికాస్ మర్మత్ మాట్లాడుతూ..."మన పండుగు లలాగే స్వాతంత్ర్య దినోత్సవం కూడా ఒక పండుగల దేశభక్తిని, స్వేచ్ఛా విలువలను అందరం కలసి జరుపుకోవాలి" అన్నారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డా.శ్రీకాంత్ మాట్లాడుతూ.. "మన స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకునే రోజు ఇది. ప్రతి పౌరుడూ దేశ అభివృద్ధికి తన వంతు బాధ్యతగా పనిచేయాలి" అన్నారు.

Edited Printed Published & Owned by Dama VijayAKumar. And Printed at Vijay Publishers and Printers, #1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. Published at Vijay Publications, 1-176, Anjur Village and Post, K.V.B.Puram Mandal, Tirupati District, Andhra pradesh. EDITOR DAMA VIJAYAKUMAR, RNI. NO. APTEL/2023/86143